# నవభూమి హైదరాబాద్

09 జూన్ ,2025 సోమవారం | పేజీలు:08

www.epaper.navabhoomi.in


# వీకెండ్ పార్టీ ప్రాణాలు తీసింది




**ఘట్‌కేసర్, -నవభూమి:** వీకెండ్ పార్టీ చేసుకుని అతివేగంతో వెళ్తుండగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని.. ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ పరశురాం వివరాల ప్రకారం.. హయత్‌నగర్ మండలం, కుంట్లూరుకు చెందిన బత్తుల భార్గవ్ యాదవ్(23), సైనిక్‌పురికి చెందిన చేతి వర్షిత్(22), ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేశ్‌లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు శుక్రవారం రాత్రి ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో వీకెండ్ పార్టీ చేసుకున్నారు.అర్ధరాత్రి దాటిన తర్వాత క్రెటా కారు(టీఎస్ 08 హెచ్‌ఈ 5796)లో స్థానికంగా రోడ్లు, చెరువు వద్ద తిరిగి ఇంటికి వెళ్తున్నారు. ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద అతివేగంగా వెళ్తుండగా కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో కారు వెనుక డోర్ ఊడిపోయింది. కారులో ఉన్న భార్గవ్ యాదవ్, వర్షిత్‌లు కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కాగా దినేశ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రవీణ్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి

# కేసీఆర్ నివాళులు

**హైదరాబాద్-నవభూమి:** సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. మాగంటి గోపీనాథ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గోపీనాథ్ భార్య, పిల్లలను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. గోపీనాథ్ కుమారుడు వాత్సల్యనాథ్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చారు. కష్టకాలంలో వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని చూసి కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. మాగంటి కుమారుడిని పట్టుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు.కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీలు కే ఆర్ సురేశ్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ జోగిన పల్లి సంతోష్ కుమార్, పువ్వాడ అజయ్, భాస్కర్ రావు, పద్మారావు గౌడ్, ఆశన్నగారి జీవన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి తదితర పార్టీ నేతలు మాగంటి గోపీనాథ్ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ (%మీుఘ్రుఖత్‌ఱ +శీజూఱఅథ్ష్ర%) ఆదివారం ఉదయం 5.45 గంటలకు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. గురువారం సాయంత్రం (ఈ నెల 5న) తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్‌ను కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించారు. అప్పటి నుంచి హాస్పిటల్‌లోనే చికిత్స పొందుతున్నారు. కార్డియాక్ అరెస్టు కావడం.. సీపీఆర్‌తో తిరిగి గుండె కొట్టుకోవడంతోపాటు నాడి సాధారణ స్థితికి వచ్చినా.. అపస్మారక స్థితి నుంచి ఆయన బయటపడలేదు. పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆయన భౌతిక కాయాన్ని మాదాపూర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.



## "ప్రజల కథే.. నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ

# కార్యక్రమంలో ముఖ్యమంత్రి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:**గౌలీగూడ గల్లీ నుంచి హర్యానా గవర్నర్ వరకు ఆయనది సుదీర్ఘ ప్రయాణం ఆయన జీవితంలో ఎన్నో పదవులు అధిష్టించినా ఎప్పుడూ ప్రజలకు దూరం కాలేదు దత్తాత్రేయ గారితో వ్యక్తిగతంగా నాకు చాలా సన్నిహిత సంబంధం ఉంది ఆయన్ని నేను చాలా దగ్గరగా చూసాను అజాత శత్రువు అనే పదం బండారు దత్తాత్రేయ గారికి సరిగ్గా సరిపోతుంది దేశ స్థాయిలో అటల్ బిహారీ వాజ్ పేయి గారిలా రాష్ట్రంలో బండారు దత్తాత్రేయ గారు ఉన్నారు.పదవిలో ఉన్నా లేకున్నా మన రాష్ట్రంలో దత్తాత్రేయ గారిని రాజకీయాలకు అతీతంగా గౌరవిస్తారు రాజకీయాలకు అతీతంగా ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి అందరూ హాజరవుతారు కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవారు ఆయన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది జంటనగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది ఇద్దరే నాయకులు.. ఒకరు పీజేఆర్, మరొకరు దత్తాత్రేయ గారు.మేం తీసుకునే నిర్ణయాల్లో పీజేఆర్, దత్తాత్రేయ గారి స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుంది









## ఎంపీ వద్దిరాజు ,కేటీఆర్, తన్నీరు,పువ్వాడలతో కలిసి మాగంటి కుటుంబ సభ్యులకు పరామర్శ







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన గోపీనాథ్ భౌతికకాయాన్ని మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని ఆయన నివాసానికి తరలించారు.ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.గోపీనాథ్ సతీమణి సునీత, కుమారుడు వాత్సల్యనాథ్, కుమార్తెలు అక్షర నాగ,దిశిరలను కేటీఆర్, హరీష్ రావు,రవిచంద్రలు ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మాగంటి గోపీనాథ్ మృతి పట్ల తీవ్ర సంతాపం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:** గుండె సమస్యతో తీవ్ర అస్వస్థతకు గురై హఠాన్మరణానికి గురైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. గోపీనాథ్ మృతి వార్త తెలియగానే ఆయన నివాసానికి చేరుకొని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛాలతో నివాళు లర్పించిన మహేందర్ రెడ్డి. టిడిపి హయాం నుండి బీఆర్ఎస్ వరకు గోపీనాథ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మహేందర్ రెడ్డి. ఆయన మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించిన మహేందర్ రెడ్డి.

# గ్రామ గ్రామాన జ్ఞానమాల కార్యక్రమం విస్తరించాలి

◆ **జై భీమ్ సేన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి బాల్ నరసింహ**













**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 8:** గ్రామ గ్రామాన మహనీయుల విగ్రహాల వద్ద జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించాలని కౌకూర్ జ్ఞానమాల కమిటీ సభ్యులు గుమ్మడి బాల నరసింహ చెప్పారు.ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 72వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జేబీఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల్ నరసింహ మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఉన్న మహనీయుల విగ్రహం వద్ద జ్ఞానమాల కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జేబీఎస్ కోశాధికారి మేకల రమేష్. పేరుపల్లి సత్యనారాయణ. రావుల శ్రవణ్. మహనీయులకు పూల మాలాంకరణ చేయగా. సీనియర్ అంబేద్కర్ వాది జిపి శ్యామ్ రావు. డిఎం శ్యామ్ రావు. పేరుపల్లి రాజేష్. దారుపల్లి శ్రవణ్. బత్తుల దుర్గా దాస్. తుమ్మల నరసింహారావు. వై రవి .రవి కామ్లే. మహిళా అంబేద్కర్ నాయకురాలు శ్రీమతి హీరోకర్ మంగ. డి నాగమణి కోమలు. బీమాల. లతా మాన్. మొదలగువారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు.యాప్రాల్లో 72 వ వారం జ్ఞానమాల ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 72 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతం కొనసాగింది ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల నర్సింగ్ రావు రాచ దయానంద్, వై.పీ నరసింహ,ఏపీ బాబు, రామ్ చందర్, కే బాలయ్య, మాణిక్చంద్, రాజు, కే గోపాల్, చంద్రయ్య ముదిరాజ్, బాల నరసింహ, రాము , ఎరుకల సంఘము నుండి ఉదయ్ కుమార్ ,రాజ్ కుమార్ ,వెంకటేష్ ,రమేష్ మరియు మహిళా నాయకులు శ్రీలత ,అరుణ, నవ్య, జయ ,మున్నగవారు పాల్గొని 8జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వారందరికీ అంబేద్కర్ సంఘం తరఫునుంచి ధన్యవాదములు తెలియ జేశారు.మల్కాజ్గిరి చింతల్ బస్తీలో 22 వ వారం జ్ఞానమాల జ్ఞానమాల సమర్పించిన శ్రీనివాస్ రెడ్డి మల్కాజ్గిరి ఎస్సీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చింతల్ బస్తీ, మల్కాజిగిరి. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, నర్సింగరావు, నీలం సతీష్, నర్సింగ్, ఇస్మాయిల్, పటేల్ బాబురావు, జగమహేష్, కన్నయ్య, గణేష్, రాజు,మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.ఆనంద్ బాగ్లో 196 వారం జ్ఞానమాల మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో ప్రతి ఆదివారం కూడా ఆనంద్ బాగ్ రోడ్లో మల్కాజ్గిరి అంబేద్కరిటీస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచవ్యాప్తంగా ప్రియమైన ఇంటెక్చువల్, భారత రత్న భారత రత్నానికి 196వ వారం నానమాల కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నా రు కార్యక్రమంలో వెంకట్ రావు గారు, కొలిపాక రామ్ మోహన్ , రాజయ్య , బాను ప్రకాష్ గారుబీ జస్వంత్ గారు ప్రసాద్ (డాలర్) సుమన్ మరియు రషీద్ లు పాల్గొన్నారు హుమైన్ నగర్ లో 170 వ వారం జ్ఞానమాల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 170 వ వారం హుమాయ్ నగర్ హైదరాబాద్ అంబేద్కర్ భవన్లో పూలమాలలు వేస్తున్న ఎ. శివ్ రాజ్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అథవాలే తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు %ూ×ూజూ౯ూ% సెంట్రల్ యూనిట్ సలహాదారు మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా కమిటీ నాయకులుగా శివరాజ్ పనిచేస్తున్నారు .

### హయత్ నగర్ ఎల్లారెడ్డి కాలనీలో

# శ్రీ ఫిజియోథెరపీ ఘనంగా ప్రారంభోత్సవం

◆ **ముఖ్యఅతిథిగా: జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 8 జూన్** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలోని ఎల్లారెడ్డి కాలనీలో లి ఫిజియోథెరపీ క్లినిక్ ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్లినిక్ యజమానులతో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శరీరంలో నరాలకు సంబంధించిన సమస్యకు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ చాలా బాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా బొమ్మలు గుడి ఈ ప్రాంతంలో దినదినాభివృద్ధి చెందుతున్న కాలనీలకు సమీపంగా ఉండే విధంగా క్లినిక్ ఏర్పాటు చేశారని,ఈ సదా అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో క్లినిక్ యజమానులు డాక్టర్ పి.లక్ష్మి,డాక్టర్ శ్యామల మరయు బీజేపీ నాయకులు సాయిలు గౌడ్,మోహన్ రెడ్డి, రంగారెడ్డి,వెంకటరమణ గౌడ్,నక్క రాజేష్, కిరణ్ కుమార్,సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కేసీఆర్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసంలో ఉంచిన ఆయన భౌతికకాయాన్ని కేసీఆర్ సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ వెంట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,కొత్త ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు తదితరులు ఉన్నారు

# నూతన మంత్రుల ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8 :**నూతన మంత్రులుగా చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటిశ్రీహరి, గడ్డం వివేక్ వెంకటస్వామీ లతో ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ జి ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధనసరి అనసూయ, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి జితేందర్, ఎం .ఐ. ఎం పక్ష నేత అక్బరుద్దీన్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,ఇతర ప్రముకులు.











## బాబూమోహన్ చేతుల మీదుగా

# డాక్టర్ మణి ఆనంద్ కుమార్‌కు సన్మాన సత్కారం

**ఖైరతాబాద్ జూన్ 08 (నవభూమి ప్రతినిధి)** వేదిక సుందరయ్య విజ్ఞాన కేంద్రం భాగ్ లింగం పల్లి హైదరాబాద్ లో అవార్డు కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ప్రగతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యాన తెలంగాణ ఫోర్మేషన్ డే అనివల్ అవార్డు 2025 నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్తలకు కవులకు కళా కారులకూ సిని టివి వారికి వివిధ రంగంలో చేస్తున్న విశిష్ట సేవలదిస్తున వారిని.గుర్తించి ఆవార్డ్ సన్మానం సత్కారం ప్రముఖల చేతుల మీద గా చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా కు చెందిన రక్త దాత (యాభై ఒక్క సారి )అన్న దాత సామాజిక సేవా కార్యకర్త విజన్ నేషనల్ బుక్ అప్ రికార్డు అవార్డు.గ్రహీత 2025 శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్చంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ గారు అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించిన ఈ సంస్థ వారు తెలంగాణ ఫార్మేషన్ డే అవార్డు తో పాటు ఘనంగా సన్మాన్మానం సత్కారం ప్రముఖల చేతుల మీద గా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అవార్డు.గ్రహీత డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ మాట్లాడుతూ నేను నా కుటుంబం అని కాకుండా సమాజంలో నా చుట్టు ఉండే నిరుపేద లకు నిరాశు యులకు అనాథ బాల బాలికల కు మానసిక వికలాంగుల కు వృద్ధుల కు రోడ్ సైడ్ నిర్భాగ్యులకు ఆనాథ శరణాలయం లో ఉండే వారికి సేవ చేయాలన్న ఆలోచన నాకు ఎక్కువగా ఉంటుంది ఇందులో భాగంగా గత ఇరవై



సంవత్సరాల నుండి నిస్వార్థతంగా ఎవరితో ఒక్క రూపాయి తీసుకుడా ఈ సేవా కార్యక్రమాల ను కొన సాగిస్తున్నాను భవిష్యత్లో కూడా ఈ సేవలను కొనసాగిస్తానని తెలియ చెస్తుతున మరియు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన2025-2026 కు గాను పద్మ అవార్డు కోసం కూడా ధరఖాస్తు చేయడం జరిగిందని ఆనంద్ కుమార్ తెలియ జేశారు ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వర్యులు సముద్రాలా వేణు గొపాలా చౌర్యులు సిని నటుడు బాబు మోహన్ దైవాఘన శర్మ సంస్థ ఫతినిధులు శ్రీనివాస రాజు వాక్యత కృష్ణ వేణి ఆవార్డు గ్రహీత లు తదితరులు పాల్గొన్నారు

## బీరంగూడలో ముదిరాజ్ సంఘం

# భవన నిర్మాణానికి శంకుస్థాపన

- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్
- బీసీ కులగణనతో ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగుదల
- ఐక్యంగా కలిసి నడిస్తేనే గుర్తింపు

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన తో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులంతా రాజకీయంగా బలపడాలని సూచించారు.ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి








సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య,శ్రీశైలం, మల్లేష్, పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# ధ్వజస్థంభ విమానం శిఖరం ప్రతిష్టలో పాల్గొన్న మాజీ మంత్రి

**ఘట్కేసర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** పోచారం మున్సిపాలిటీలోని చౌదరిగూడ నందు గల నూతన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవాలయంలో సతీ సమేత నవగ్రహములు కీర్తి ధ్వజస్థంభ విమాన శిఖర ప్రతిష్టా మహెూత్సవంలో మాజీ మంత్రి మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, ఘట్కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మాజీ సర్పంచ్ రమా దేవి రాములు గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.



# హైదరాబాద్ శిల్పకళా వేదికలో శ్రీ బండారు దత్తాత్రేయ"ప్రజల కథే..నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమం



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8: హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఇతర నేతలు.శిల్పకళా వేదికలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ "ప్రజల కథే.. నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# గోదావరి నదిలో ఆరుగురు విద్యార్థులు గల్లంతై ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాధకరం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:** గోదావరి నదిలో ఆరుగురు విద్యార్థులు గల్లంతై ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాధకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లికి చెందిన విద్యార్థులు ఆరుగురు మేడిగడ్డ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.గోదావరిలో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్,శివ మనోజ్, రక్షిత్,సాగర్,పండు, రాహుల్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# రైస్ డిపో ప్రారంభోత్సవంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:**రైస్ డిపో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ తో కలిసి రంగ రెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వానపల్లి శ్రీనివాస్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు,

# మత్తుమందు ఇచ్చి మహిళపై లైంగికదాడి

**బేగంపేట,-నవభూమి:**భర్తతో మనస్పర్థల కారణంగా దూరంగా ఉంటున్న ఓ వివాహితకు మత్తు మందు ఇచ్చి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. బేగంపేట ప్రాంతానికి చెందిన ఓ మహిళ(37)కు 2013లో వివాహం కాగా.. భర్తతో మనస్పర్థల కారణంగా బేగంపేటలోని తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో నిజాముద్దీన్ అనే వ్యక్తి ఫోన్‌చేసి డెలివరీ బాయ్‌గా పరియయం చేసుకున్నాడు.తరచూ ఆమెకు ఫోన్ చేస్తూ సందేశాలు పంపుతున్నాడు. అతని వేధింపులు భరించలేక ఓ రోజు పబ్లిక్ గార్డెన్‌లో నిజాముద్దీన్‌ను కలిసి.. భర్తతో గొడవల కారణంగా విడాకు లు ఇప్పించాలని చెప్పింది. దీంతో అతను.. విడాకులకు దరఖాస్తు చేసేందుకు ఆమె ఆధార్ కార్డు తీసుకున్నాడు. అనంతరం ఓ న్యాయవాదిని కలిసేందుకు గుడిమల్కాపూర్‌లోని ఓ హోటల్‌కు తీసుకువెళ్లాడు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,

# నివాళ్లు అర్పించిన జంగయ్య యాదవ్



**ఘట్కేసర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 217వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా ఉల్లి జంగయ్య యాదవ్ కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ కమిటీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతివారం అంబెద్కర్ ని స్మరించుకోవడం చాలా సంతోషకరమైన విషయం, అంబెద్కర్ కి నిత్య పూలమాల ఘట్కేసర్లోనే కాకుండా గ్రామ గ్రామాన కూడా కార్యక్రమం చేయవలసిందిగా సూచించారు. ఎస్సి, ఎస్టి కోసం మాత్రమే డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కృషి చేయలేదు, భారత దేశం లో పుటిన ప్రతి ఒకరి కోసం లికించారు భారత రాజ్యాంగం. ఈరోజు భారత రాజ్యాంగం తో ఎస్సి, ఎస్టిలా కంటే వెనకబడిన తరగతులు ఎక్కువ రిజర్వేషన్స్ అనుభవిస్తున్నారు. రిజర్వేషన్ అనుభవిస్తున్నవారికి కూడా తెలీదు అది ఎవరి వల్ల అనుభవిస్తునం అని, అది తెలియజేయాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలియజేసారు. ఈరోజు బీసీ, ఎస్సి, ఎస్టి అందరూ రిజర్వేషన్ స్థానాలకు మాత్రమే పరిమితం కాకుండా జనరల్ స్థానాలకు పోటీ పడే ప్రయత్నం చేయాలి అని పిలుపునిచ్చారు, డా.బాబాసాహెబ్ అంబెద్కర్ గారి స్ఫూర్తిని ఈ విధంగానే ప్రజలలోకి తెసుకేళలి కోరుకుంటు ఈ కార్యక్రమం విచ్చేసిన ప్రతి ఒకరికి జై భీంలు తెలియజేసారు. ఇలాంటి చైతన్య కార్యక్రమాల ద్వారా భవిష్యత్తు తరాలకి మనం అందించే గొప్ప మార్గం అంబేద్కరిజం అని చెప్పారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.భారతీయ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా(15 నవంబర్ 1875 %-% 9 జూన్ 1900) 125 వ వర్ధంతి నిర్వహించారు. ఉల్లి జంగయ్య యాదవ్ గారు బిర్సా ముండా గారికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మీసాల అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ బిర్సా ముండా గారి జీవిత చరిత్ర తెలియజేసారు ఈ విధంగా తెలియజేసారు. సుగుణా ముండా, కర్మీ హాతుల కుమారుడైన బిర్సా, 1875 నవంబర్ 18వ తేదీన ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారు. సాల్గా గ్రామంలో ప్రాథమిక విద్య తర్వాత ఆయన చైబాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుకున్నారు. ఆయన ఆ సమయంలో ఎప్పుడూ బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించేవారు. ముండా జనజాతివారిని ఆంగ్లేయుల నుంచి విముక్తి చేసేందుకు ఒక ఉద్యమానికి నేతృత్వం వహించారు. కాలేజీలో, స్కూల్ లో జరిగే వక్తృత్వం, చర్చా కార్యక్రమాల్లో ఆయన ఎప్పుడూ వనవాసీల నీరు, అడవి, భూమి హక్కుల గురించి ఎంతో గట్టిగా వాదించేవారు. 1886 నుంచి 1890 వరకు చైబాసా మిషన్ లో ఉన్న కాలం ఆయన వ్యక్తిత్వ నిర్మాణంలో ఒక కీలక దశ. ఈ కాలంలోనే ఆయన వ్యక్తిత్వంలో మార్పు వచ్చి ఆత్మాభిమానం అనే దీపం ప్రజ్వరిల్లింది. సంతాల్ ఉద్యమం, చువార్ ఉద్యమం,కోల్ విప్లవం ప్రభావం కూడా ఆయన మీద ఎంతగానో ఉంది. తన జాతి ఏ దుర్దశలో ఉందో, తమ సామాజిక, సాంస్కృతిక,మతపరమైన అస్తిత్వానికి ఎటువంటి ముప్పు ఉందో చూసి, ఆయన మనసులో విప్లవ భావాలు పెల్లుబికాయి. ముండా జాతివారి పాలన వెనక్కి తీసుకురావాలని, తన తోటివారిని జాగృతం చేయాలని ఆయన నిశ్చయించారు. 1894లో అనావృష్టి కారణంగా ఛోటా నాగపూర్ ప్రాంతంలో భయంకరమైన కరువు ఏర్పడి, అంటువ్యాధులు వ్యాపించాయి. ఆ సమయంలో బిర్సా పూర్తి అంకితభావంతో తన వారికి సేవలందించారు. బిర్సాయిత్ మతాన్ని స్థాపించి ఆయన ప్రజలకు ఒక కొత్త ఆలోచనను ఇచ్చారు. సాత్వికత, ఆధ్యాత్మికత,పరస్పర సహకారం, ఐక్యత, సౌభ్రాతృత్వం ఆ మతానికి ప్రాతిపదికలు. 'తెల్లవాళ్లు వెనక్కి పోవాలి' అన్న నినాదం ఇచ్చి ఆయన మన సాంప్రదాయ ప్రజాస్వామ్య స్థాపన జరగాలని పిలుపునిచ్చారు. 'మహారాణీ పాలన పోతుంది %-% మన రాజ్యం వస్తుంది'అని ఆయన అంటుండేవారు. 1894 అక్టోబర్ 1 నాడు ఒక యువనేతగా ముండా ప్రజలను ఐక్యం చేసి ఆయన భూమి శిస్తు మాఫీ కోసం బ్రిటిష్ వారిపైన ఒక ఉద్యమం ప్రారంభించారు. 1897 నుంచి 1900 వరకు ముండా ప్రజలకు బ్రిటిష్ సిపాయిలు మధ్య పోరాటం జరుగుతూనే ఉంది. బిర్సా, ఆయన సహచరులు తెల్లవారికి పెద్ద తలనెప్పిగా పరిణమించారు. 1897 ఆగస్టు లో బిర్సా, ఆయన వెంట 400 మంది సైనికులు విల్లంబులు ధరించి ఖూన్టీ పోలీస్ స్టేషన్ పైన దాడి చేశారు. 1898లో తాంగా నది ఒడ్డున ముండా దళాల బ్రిటిష్ సేనతో ఘర్షణ పడగా ముందు పరాయి సేనలు ఓడిపోయినా ఆ తర్వాత ప్రతీకారంగా ఆ ప్రాంతంలోని అనేకమంది వనవాసి నాయకులను నిర్బంధించడం జరిగింది. 1900 జనవరిలో డొంబాడీ పర్వతంపైన మరొక పోరాటం జరిగింది. ఈ పోరాటంలో ఎంతో మంది మహిళలు, పిల్లలు మరణించారు. ఆ ప్రదేశంలో బిర్సా ఒక బహిరంగ సభనుద్దేశించి ప్రసంగిస్తున్నారు. 1900 సంవత్సరం ఫిబ్రవరి 3వ తేదీన సెంతారా లో పశ్చిమ అటవీప్రాంతంలో ఒక శిబిరం నుంచి బిర్సాని అరెస్ట్ చేశారు. తాత్కాలికంగా రాంచీ కారాగారంలో బంధించారు. ఆయనతో పాటు మరో 482 మంది నిరసనకారులను కూడా అరెస్ట్ చేశారు. వారి మీద 15 అభియోగాలు మోపారు. మిగిలిన బందీల్లో 98 మందికి వ్యతిరేకంగానే చేసిన ఆరోపణలు మాత్రమే రుజువయ్యాయి. బిర్సాకి అత్యంత సన్నిహితుడైన గయా ముండా, అతని కుమారుడు సాన్రే ముండాకి ఉరి శిక్ష విధించారు. గయా ముండా భార్య మాంకీ కి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. విచారణ ప్రారంభం అయ్యే ముందు ఆయన జైల్లో ఆహారం తీసుకునేందుకు అనాసక్తి చూపించారు. కోర్టులో అనారోగ్యం పాలుకావడంతో ఆయనను మళ్ళీ జైలుకి పంపివేశారు. జూన్ 1వ తేదీన జైలు ఆసుపత్రిలో డాక్టరు బిర్సాకి కలరా వచ్చిందనీ, ఆయన ఇంకా బ్రతికి ఉండే అవకాశం లేదని చెప్పేసాడు. 1900 జూన్ 9వ తేదీన బిర్సా తుది శ్వాస విడిచినట్లు సమాచారం ఇచ్చారు. ఆ విధంగా ఒక విప్లవాత్మకమైన జీవితం ముగిసిపోయింది. బిర్సా చేసిన పోరాటం వల్ల 1908లో చోటా నాగపూర్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది. నీరు, అడవి, భూమి పైన వారసత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రారంభమైన పోరాటాలు ఒక దాని తర్వాత ఒకటి కొనసాగుతూనే ఉన్నాయి అని తెలిపారు యం.అరుణ్ కుమార్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. ఈ రోజు సూక్తి లలిత్ చెప్పారు : ఉన్నతమైన ఆదర్శం కలిగివుండటం, దాని కోసం సహనంతో పరిశ్రమించడం మన జీవిత సూత్రంగా ఉండాలి అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో కట్కూరి నర్సింగ్ రావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), తల్కా రాములు(ఎస్సి,ఎస్టి మోనిటరింగ్ కమిటీ మెంబెర్), మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు, ఎస్సీ సెల్, బిఆర్ఎస్, పోచారం మున్సిపాలిటీ), బోడు నర్సింగ్ రావు, బాలనగరం గణేష్ గౌడ్, ఎస్ కృష్ణం రాజు, సి ఆనంద్, రామప్ప, ఇ విష్ణు, లలిత్ తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**కూకట్‌పల్లి, జూన్ 7, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం...పాపయ్య యాదవ్ నగర్‌కు చెందిన గడ్డం ప్రకాష్ రావు (45) ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన అతన్ని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. విషయం తెలియడంతో సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పటల్‌కు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాణాప్రతాప్



**కూకట్‌పల్లి, జూన్ 8, (నవభూమి ప్రతినిధి) :** సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ) సంస్థ అధ్యక్షుడు రాణాప్రతాప్ సూరగన తన జన్మదినాన్ని శ్రమజీవులకు అంకితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును, కేపిఎచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. సామాజిక సంక్షేమం కోసం సేవ్ ఎ లైఫ్ సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్ మాట్లాడుతూ... ప్రజలకు మేలు చేసే దిశగా పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

## మరకత శ్రీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఆల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూన్ 8:** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి నిర్వహించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దేవాలయ విస్తరణ అన్న ప్రసాద భవనం కళ్యాణ మండపం గోశాల వేద పాఠశాల మొదలగు వాటికి స్థల సేకరణలో భాగంగా 200 చదరపు గజాలు స్థలాన్ని కొనుగోలు చేసుకునేందుకు అడ్వాన్స్ గా 70 లక్షల రూపాయలు ఈరోజు అనగా 8 జూన్ న రోజున చెల్లింపు జరుగుతుందని , దేవుని కృప వల్ల ముందుకు సాగే అదృష్టం కలి గే భాగ్యం దక్కుతుందని దానికోసం భక్తులు ఆలయ అభివృద్ధికి భూదాన యజ్ఞంలో భాగస్వాములు కావాలని భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# అమీన్‌పూర్‌లో ముదిరాజ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

◆ ముదిరాజుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం ◆ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** నియోజకవర్గ పరిధిలోని ముదిరాజుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ భవనం పనులకు ఆయన ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవా దృక్పథం.. ధైర్యానికి మారుపేరైన ముదిరాజులు తెలంగాణ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.. నియోజకవర్గంలో ముదిరాజుల కోసం సొంత నిధులచే సంక్షేమ సంఘ భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పటాన్ చేరులోని ముదిరాజ్ భవన్ ను రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో ఆధునీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అమీన్పూర్ లో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ నిర్మాణానికి సైతం త్వరలోనే నిధులు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ. ముదిరాజులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గము నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ముదిరాజులు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బాలరాజు, ఉపేందర్, కృష్ణ, బిజీలీ రాజు, చదువుల మల్లేష్, రాములు, బాశెట్టి అశోక్, రాజేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో సామాజిక న్యాయం పాటించిన ముఖ్యమంత్రికి

# ధన్యవాదాలు:తల్లమల్ల హసేన్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:** తెలంగాణ ప్రభుత్వంలో మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనుయాయులు చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలిపిన మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో సామాజిక న్యాయ దిశగా ఎస్సీలలో డాక్టర్ వివేక్ వెంకట స్వామికి అడ్లూరి లక్ష్మణ్ కి బీసీలలో వాకిటి శ్రీహరి కి మంత్రి పదవులు ఇవ్వడం ఎస్టీలలో అసెంబ్లీ ఉపసభాపతిగా డాక్టర్ రామచంద్రనాయక్ ను నియమించటం హర్షనీయం అభినందనీయమని సామాజిక న్యాయం పాటించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అఖిలభారిత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి రాహుల్ గాంధీ సోనియా గాంధీ కి దళితుల పక్షాన మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హస్సేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య మంచాల వెంకటస్వామి ముల్లగిరి కాంతయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం బేగారీ శివరాజ్ రాష్ట్ర కార్యదర్శిలు దాసరి దేవయ్య జాతీయ కమిటీ సభ్యులు బండి అశోక్ ముండ్ల గిరి కాంతయ్య తెలంగాణ జిల్లాల బాధ్యులు బోయిల అఖిల్ బండ వరప్రసాదరావు పల్ల రాజశేఖర్ దండు రాజు పాశం వెంకటేశ్వర్లు గాలయ్య సామరాజు కట్ట దుర్గాప్రసాద్ సంద యాదయ్య ఏడిండ్ల





అశోక్ పిడతల శ్రీను కంచర దాసు ఆనందరావు కామర్ల జానయ్య సామారాజు మన్నె కృష్ణయ్య దొంత సత్యం తదితరులు మాల మహానాడు రాష్ట్ర కమిటీ పక్షాన ముఖ్యమంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినారు

# కొత్త బోగీలు లేనట్లే!

**హైదరాబాద్ -నవభూమి:** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఇప్పట్లో తోపులాటలు, కిక్కిరిపోయిన జనాల నడుమ ప్రయాణాలు తప్పేలేవు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా కొత్త బోగీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన మెట్రో నిర్వహణ సంస్థ ఎల్ అండ్ టీ ఆ దిశగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు. కనీసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేయకుండా జాప్యం చేస్తుండటంతో.. నగరవాసులకు మెట్రో ప్రయాణం ఇబ్బందిగా మారుతోంది. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా అదనపు బోగీలను తీసుకోవాల్సి ఉన్నా.. అందుకు తగిన ప్రతిపాదనలు ఇంకా కార్యరూపంలోకి రాలేదు. దీంతో కొత్త బోగీల వ్యవహారంలో మెట్రో నిర్వహణ సంస్థ నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తోంది. హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించే వారి సంఖ్య నిత్యం పెరుగుతున్నా.. అందుకు సరిపడా బోగీలు లేవు. దీంతో మెట్రో రైళ్లన్నీ ప్రయాణికులతో పీక్ అవర్స్‌లో నిండిపోతున్నాయి. కిక్కిరిసిన జనంతో.. గమ్యస్థానాలకు చేర్చుతుండే తప్పా..కొత్తగా బోగీలను ఏర్పాటు చేసి, ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను కల్పించడంలో హైదరాబాద్ మెట్రో నిర్లక్ష్యం చేస్తోంది. నష్టాల పేరిట అదనపు బోగీల విషయాన్ని పక్కన పెడుతుండటంతో రద్దీ సమయంలో గంటల కొద్దీ స్టేషన్ల వద్ద ఎదురుచూడాల్సిన వస్తోంది. ఇలాంటి ఇబ్బందుల నేపథ్యంలో కొంతమంది ప్రత్యామ్నాయ మార్గాల్లో జర్నీ చేసే వారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. సాధారణ సమయంలో ఖాళీగానే ఉన్నా..ఉద యం 6-10గంటల మధ్య, సాయం త్రం 5-8గంటల మధ్య రద్దీ ఒక్కసారిగా పెరుగుతున్నది. ప్రస్తుతం ఉన్న మూడు బోగీలతో వెయ్యి మంది మాత్రమే ప్రయాణించే వీలు ఉంది. కానీ అంతకు మించి ప్లాట్‌ఫారం మీద ప్రయాణికులు చేరడంతో.. తర్వాతి ట్రైన్ కోసం ఎదురుచూస్తున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం ఇలాంటి ఇబ్బందులతో గమ్యస్థానాలకు చేరుకోవడంలో జాప్యం జరుగుతున్నదని పలువురు మెట్రో ప్రయాణికులు వాపోతున్నారు. అదనపు బోగీలకు మరో ఏడాది నిజానికి గతేడాది జూలై నాటికే కొత్త బోగీలను ఏర్పాటు చేసుకోవాలని మెట్రో భావించింది. కానీ ఎల్ అండ్ టీ ఆసక్తి చూపలేదు.

# అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ అకాల మృతి చెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



**ఉప్పల్ -నవభూమి :**అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ అకాల మృతి చెందిన పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొని పుష్పాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కాలనీల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: నెమలి అనిల్ కుమార్

## బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీలో పర్యటన



**ఉప్పల్ -నవభూమి:** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆదివారం పర్యటించడం జరిగింది.ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో జరుగుతున్న అబివృద్ధి పనులను పరిశీలించి అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీలో ప్రధానంగా ఉన్న సమస్యల గురించి ఆరా తీసి త్వరలోనే సమస్యల పరిష్కారానికై ఇలాగే కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి,అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భానుచందర్ రెడ్డి,చౌదరి,మన్నన్,రషీద్,విలయత్ ఖాన్,హసన్, శ్రీశైలం,శ్రీనివాస్ ,సత్యనారాయణ, సంజయ్,రాము, ఆర్.వెంకన్న,బి. శ్రీనివాస్,వి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆస్తమా వైద్య శిబిరానికి విశేష స్పందన



**మేడ్చల్- జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** మృగశిర కార్తి సందర్భంగా కండ్లకోయలోని సాయి గీత ఆశ్రమం లో నిర్వహించిన ఉచిత ఆస్తమా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వేయి మందికి పైగా ప్రజలుహాజరైఉచితఆస్తమామందును పొందారు.కామారెడ్డి, ఖమ్మం, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ లాంటి అనేక ప్రాంతాల నుండి ప్రజలు ఈ క్యాంప్‌కు వచ్చారు. అందరూ ఆనందంతో, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ సాయి గీత ఆశ్రమం భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఉచిత మెడికల్క్యాంపులను నిర్వహించనుందని తెలిపారు.



# బంగారు మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట పాల్లని ప్రత్యేక పూజలు నిర్వహించిన: కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 129 డివిజన్ సూరారం విలేజ్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు అమ్మవారి ప్రత్యేక పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ:సంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.జంగారెడ్డి, కె. హనుమంత్ రెడ్డి, కె హనుమంతరావు, మల్లికార్జున్, నిఖిల్ రెడ్డి, అంజి రెడ్డి, శివకుమార్ మరియు అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబన్, నదీమ్ , సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిఅట్లూరీ లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం. ధర్మపురి ఎమ్మెల్యే అట్ల లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను కలిసి. సన్మానించి. శుభాకాంక్షలు తెలిపి. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసిన. మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్.

# హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందచేసిన మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారంలో హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ 50000 రూపాయలు హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీ హరిహర అభయ ఆంజనేయ స్వామి దేవాలయ దశమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**కుత్బుల్లాపూర్- జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్ లో శ్రీ హరిహర అభయ ఆంజనేయ స్వామి దేవలయ దశమ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో దేవస్థాన కమిటీ సభ్యులు నాగదీప్ గౌడ్ , బాల కృష్ణ గౌడ్ ,సందీప్ గౌడ్ , డి.ఎస్.యన్ రెడ్డి,రాంబాబు , వీరారెడ్డి , నార్లకంటి ప్రతాప్ , సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, మనోహర్ , జ్ఞానేశ్వర గౌడ్,కృష్ణ రెడ్డి మధుకర్ రెడ్డి, రమణ మూర్తి,ఆంజనేయ చారి నరసింహ , నవీన్,భాను చందర్, శ్రీనివాస్ , కృష్ణ తేజ,కృష్ణ , ఆంజనేయ రెడ్డి , వికాస్ , సందీప్, భగవాన్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి, జగదీశ్వర రావు, తదితర కాలనీ వాసులు, భగవత్, శ్రవణ్ , శ్యామ్ , శివ భక్తులు పాల్గొనడం జరిగింది

# మాగంటి గోపీనాథ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు సీనియర్ నాయకులు శ్రీ మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరుసగా మూడుసార్లు శాసన సభకు ఎన్నికై.. ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సాధించుకున్న గోపీనాథ్ మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో పటాన్ చెరు పట్టణానికి చెందిన జిఎంఆర్ ఆటో యూనియన్ అధ్యక్షులు దస్తగిరికి ఉపాధ్యక్షుడిగా నిర్మించిన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఆటో డ్రైవర్లకు తగు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోనూ సముచిత ఇల్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం దస్తగిరిని అభినందించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# మూడు నెలలకు ఒకేసారి సరిపడా సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు

**మేడ్చల్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లాపౌరసరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ఈనెల 15వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని లబ్ధిదారులు భావించి కంగారు పడుతున్నారు ఈ మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు ఈ విషయాన్ని రేషన్ కార్డు దారులు గమనించాలని డీఎస్ఓ ఆ ప్రకటనలో తెలిపారు.

# కృష్ణా లైఫ్ క్యూర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి








**కుత్బుల్లాపూర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ కుమారుడు డాక్టర్బట్టరాకేష్ ఆర్థోపెడిషియన్ కోడలు డాక్టర్ బట్ట నవీన గైనకాలజిస్ట్ కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో జెకె శేఖర్ యాదవ్, బట్ట నరసింహ, బట్ట పాల వెంకటేష్ , పరుష శ్రీనివాస్ యాదవ్, గడ్డమీది భరత్ కుమార్ , బట్ట శివ కుమార్ , బౌరంపేట్ హరీ కృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

# మాగంటి గోపీనాథ్‌కు నివాళులు అర్పించిన ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, జూన్ 08 (నవభూమి ప్రతినిధి) :** బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణం పార్టీ శ్రేణుల్లో విషాదాన్ని నింపింది. ఆయన భౌతికకాయానికి ఆదివారం శ్రద్ధాంజలి ఘటిస్తూ పలువురు నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని సతీష్ రావు అన్నారు. పార్టీకి నిబద్ధత, ప్రజలతో అనుబంధం ఉన్న గొప్ప నాయకుడిని కోల్పోయామని, ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని ఆకాంక్షించారు.



# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, జూన్ 08, (నవభూమి ప్రతినిధి) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మోతీనగర్ పాండురంగ నగర్ లో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి 31వ వార్షిక బ్రహ్మోత్సవాలు రాఘవేంద్ర ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా బండి రమేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అలాగే ప్రశాంత్ నగర్‌లోని రేణుక ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయాలలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నరేష్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొన్నారు. ఆయన ఆలయానికి విచ్చేసిన భక్తులతో మమేకమై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ప్రజల మానసిక శాంతికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. నరేష్, నాయకులు లక్ష్మయ్య, సుధాకర్, సాత్విక్, శివ చౌధరి, గోవిందు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కృష్ణ లైఫ్ సెక్యూర్ హాస్పిటల్‌ను ప్రారంభించిన: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ పరిధిలో మాజీ కార్పొరేటర్ బట్ట పాలకృష్ణ కుమారుడు బట్ట కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసుకున్న కృష్ణ లైఫ్ సెక్యూర్హాస్పిటల్ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాదె వినోద్, నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి . వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ,నల్ల పోచమ్మ దేవాలయ యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు






**కూకట్‌పల్లి,జూన్ 08,(నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రాజీవ్ గాంధీ నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయ యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో గంగాభిషేకాలు, హోమాలు, విభిన్న దేవతారాధనలతో కూడిన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతంతో అతిథిని సత్కరించి, ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ పరిధి చిత్తారమ్మ దేవాలయం లో ఎస్.ఎస్.కె పట్కార్ ఖాత్రి సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినమాస్ ఉపనయనంమంజ్ 130 మంది పిల్లల ఉపనయన కార్యక్రమంలో పాల్గొని 128 చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ప్రాణధార సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొని.. సూరారం డివిజన్ పరిధి షాపూర్ నగర్ లో కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్‌లి ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని తదుపరి..130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి లో డా.ఆర్గానిక్ క్లినిక్ ఫార్మసీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి క్లినిక్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,ఈ కార్యక్రమం లో వీరారెడ్డి,నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,శ్రీనాథ్, శ్రీకాంత్ రెడ్డి,మహేష్గౌడ్,మహేష్,ఈశ్వర్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి భాధ్యత







**కుత్బుల్లాపూర్ - జూన్ 8:(నవభూమి ప్రతినిధి)**100 రోజుల కార్యక్రమం జూన్ 2 నుండి సెప్టెంబర్ 9 తేది వరకు ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో పర్యావర పరిరక్షణ ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు మొక్కలు నాటడం, ఇంటి ఇంటికి వ్యర్థాల వర్గీకరణ వీధి కుక్కల జనాభా నియంత్రణ ఏబీసీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించనైనాది. ఈ కార్యక్రమాలలో స్వయం సహాయక బృందాలు ఎస్ హెచ్ జీ భ్యులు, మున్సిపల్ సిబ్బంది, నిజాంపేట్ వాసులు ఉన్నారు.

## మందుబాబులు మారరా..!

**హైదరాబాద్,-నవభూమి:** గ్రేటర్ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు కలకలం సృష్టిస్తున్నాయి. జరుగుతున్న ప్రమాదాల్లో 80శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడంతోనే అని పోలీస్ రికార్డుల ద్వారా తెలుస్తోంది. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న మందుబాబులు.. వారి ప్రాణాల తో పాటు ఇతరుల ప్రాణాలను తోడేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎంత అవగాహన కల్పించినా, ఎన్నిసార్లు జరిమానాలు విధించినా.. చివరకు జైలు శిక్షలు కూడా విధించినా వాహనాలు నడిపే మందుబాబుల్లో మార్పు రాకపోవడం విచారకరం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో ప్రతి రోజు కనీసం 5నుం చి 10 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా వాటిలో ప్రతిరోజు సగటున నలుగురు మృతిచెందుతున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికీ మందుబాబుల్లో మార్పురాకపోవడంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి. నెలరోజుల్లో 1500మంది పట్టుబడ్డారు..రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా సైబరాబాద్ పోలీసులు కమిషనరేట్ పరిధిలో గతనెల రోజులుగా 4 వారాంతరాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో సుమారు 1500మంది పట్టుపడ్డారు. కేవలం నాలుగు శనివారాల్లో చేసిన తనిఖీల్లోనే ఇంతమంది పట్టుబడ్డారంటే ఇక ప్రతిరోజు పోలీసులకు దొరకకుండా ఎంతమంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ద్విచక్రవాహన దారులే అధికం..మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులే ఉంటున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఒక నెలలో నమోదైన కేసులను పరిశీలిస్తే %ా% మే 24న జరిగిన తనిఖీల్లో 252మంది వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడగా అందులో 199మంది ద్విచక్రవాహనదారులే ఉన్నా రు. మే 17న జరిగిన తనిఖీల్లో పట్టుబడిన 306 మందిలో 346 మంది ద్విచక్రవాహనదారులే ఉన్నారు. మే 10న జరిగిన తనిఖీల్లో పట్టుబడిన 238మందిలో 189మంది ద్విచక్రవాహనదారులు ఉన్నారు. మే 3న జరిగిన తనిఖీల్లో 238మంది పట్టుబడితే 187మంది ద్విచక్ర వాహనదారులు ఉండగా, మే 30న జరిగిన తనిఖీల్లో 305మంది మందుబాబులు పట్టుబడగా వారిలో 242మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. మద్యం మత్తులో వాహనాలు నడిపినవారికే కాకుండా ఇతరులకు కూడా ప్రాణపాయమని, మద్యం సేవించేందుకు బయటకు వచ్చినవారు డ్రైవింగ్ కోసం మద్యం సేవించనివారిని తోడుగా తీసుకెళ్లాలని లేదా క్యాబ్, రాపిడో వంటి వాహనాలను ఆశ్రయించి క్షేమంగా ఇళ్లకు చేరాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూ చిస్తున్నారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవం

# వేడుకలను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 8:** జూన్ 20వ తారీకు లాల్ బహుదూర్ స్టేడియంలో జరుగుతున్నటువంటి 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ రవి కిషోర్ తెలియజేశారు హైదరాబాదులో ఉన్నటువంటి విశ్వా సెంటర్లో జరిగిన మీటింగ్లో మాట్లాడుతూ యోగాకు హైదరాబాదులో ప్రజలు పెద్దపీట వేస్తారని ప్రస్తుత తరుణంలో రకరకాల మానసిక శారీరక అనారోగ్యాలనుంచి బయటపడేసేది కేవలం యోగ మాత్రమే అటువంటి యోగాను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు తెలంగాణలో ఉన్నటువంటి అన్ని యోగా సెంటర్ల నుంచి మరియు యోగ పట్ల ఆసక్తి కలిగిన అందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ రమేష్ గురుజీ స్టేట్ కోఆర్డినేటర్ విశ్వక్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతమ్ వినోద్ ప్రమీల ఆర్గనైజింగ్ టీం సతీష్ మహాదేవి అనిల్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారి సమక్షంలో నిన్న జరిగినటువంటి మీటింగ్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంతో గతంలో జరిగిన దానికన్నా అధిక స్థాయిలో విజయవంతం చేయాలని అందుకు అన్ని ఆధ్యాత్మిక సంస్థల సహకారం తప్పక అందుతుందని ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ తెలియజేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అందరి యొక్క ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న తరుణంలో తెలంగాణ యోగా కఆర్డినేషన్ కమిటీ మరియు జేఏసీ మరియు ఇతర ఆధ్యాత్మిక సంస్థల వారికి తన ఎప్పుడు సహకరిస్తానని ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో నిర్వహించాలని అందుకు కావలసిన ఏర్పాట్ల విషయంలో నేను ఎప్పుడూ ముందుంటాను అని తెలియజేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి సమక్షంలో జరిగినటువంటి మీటింగ్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అధ్యక్షులు శ్రీ రవి కిషోర్ గారు తెలిపారు ఎన్నో ఆధ్యాత్మిక సంస్థలు కలిపి నిర్వహించే కార్యక్రమంలో అన్ని చేతులు కలుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.








# నేడు చేప ప్రసాదం పంపిణీ

**అబిడ్స్, -నవభూమి:** చేప ప్రసాదం పంపిణీకి అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఉబ్బస వ్యాధి గ్రస్తులకు బత్తిని కుటుంబీకులు ఇచ్చే చేప ప్రసాదాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆది, సోమవారాల్లో పంపిణీ చేయనున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు క్యూలైన్‌ల కోసం బారికేడ్లను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు పారిశుధ్యంతో పాటు మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వాటర్‌వర్క్స్ అధికారులు మంచినీటి సరఫరాకు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు చేప ప్రసాదం స్వీకరించేందుకు వచ్చే ఆస్తమా వ్యాధిగ్రస్తులు వారి సహాయకులకు అల్పాహారాలు ఉచితంగా అందించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేశాయి. అగర్వాల్ సమాజ్, జైస్వాల్ సమాజ్‌లతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల వారు ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం కోసం వచ్చే ఉబ్బస వ్యాధిగ్రస్తులు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి చేరుకునేందుకు గాను నగరంలోని వివిధ రైల్వే స్టేషన్‌లు, బస్సు స్టేషన్ల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఎగ్జిబిషన్ మైదానానికి ఏర్పాటు చేశారు. ప్రత్యేక టోకెన్లు..ఈ సంవత్సరం 42 క్యూలైన్లను ఏర్పాటు చేసి చేప ప్రసాదం పంపిణీ చేసేందుకు గాను అధికార యంత్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఫిషరీస్ డిపార్ట్ మెంట్ ద్వారా లక్షకు పైగా చేప పిల్లలను అందుబాటులో ఉంచి అవసరాలను బట్టి మైదానానికి తరలించేందుకుగాను ఆ శాఖ వారు ఏర్పాట్లు చేపట్టారు. చేప ప్రసాదం కోసం సమయనుసారం ప్రత్యేక టోకెన్లు ఇవ్వనున్నట్లు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. లక్షన్నర చేప పిల్లలు సిద్ధం..చేప ప్రసాదం పంపిణీకి మత్స్య శాఖ ద్వారా లక్షన్నర చేప పిల్లలను సిద్ధంగా ఉంచుతున్నట్లు రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, జమ్మూ కశ్మీర్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు చేప ప్రసాదాన్ని ప్రత్యేక ప్రణాళికతో గతంలో కంటే ఎక్కువ క్యూ లైన్లు ఏర్పాటు చేసి వివిధ సంస్థల ద్వారా పంపిణీ జరిగేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మృగశిర కార్తె ప్రవేశిస్తుండటంతో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేప ప్రసాదం పంపిణీ ప్రారంభిస్తారని, టీ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరు కానున్నట్టు తెలిపారు.

